[ప్రచురణార్థమైనది]

**భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము**
**నేరపూర్వక అప్పీలు అధికారపరిధి**
**క్రిమినల్ అప్పీళ్ళ సంఖ్యలు.1735-1736/2010**

**సత్బీర్సింగ్మరియుఇంకొకరు ....... అప్పీలుదార్లు**

**వర్సెస్**

**స్టేట్ఆఫ్హర్యానా ....... ప్రతివాది**

**తీర్పు**

**యన్.వి.రమణ, భారత దేశ ప్రధాన న్యాయమూర్తి.**

1. చండీగఢ్ లోని పంజాబ్, హర్యానా హైకోర్టు తేది.11-12-1997న ట్రయల్ కోర్టు అప్పీలుదారును దోషులుగా నిర్ధారిస్తూ శిక్షఖరారు చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ అప్పీలుదారుల క్రిమినల్ అప్పీళ్ల నెంబర్లు.3-ఎస్.బి/1998 మరియు16-ఎస్.బి/1998ను తేది.06-11-2008న సదరు హైకోర్టు కొట్టివేయుటను సవాలు చేస్తూ అప్పీలుదార్లు ప్రస్తుత అప్పీళ్లను దాఖలు చేసినారు.

2. ప్రాసిక్యూషన్ క థనం ప్రకారం మృతురాలికి తేది.01-07-1994న నిందితుడు/ఒకటో అప్పీలుదారునితో వివాహమైంది.తేది.31-07-1995న సాయంత్రం సుమారు 4, లేక 4:30 గంటల మధ్యన తన కూతురికి అనారోగ్యము చేసిందని, ఆస్పత్రిలో ఉందని కొందరు వ్యక్తులు ఫిర్యాదికి సమాచారం ఇచ్చారు.వెంటనే అతను భార్య, కొడుకుతో కలసి ఆస్పత్రికి వెళ్ళాడు. అక్కడ మృతురాలు కాలిన గాయాలతో మరణించి ఉండడం గమనించాడు. వివాహమైన సంవత్సరం తర్వాత మృతురాలు తనకు తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకుందని, ఆమె మరణానికి ముందు కట్నం తక్కువ తెచ్చిందన్న కారణంగా ఇద్దరు నిందితుల చేతిలో ఆమె క్రూరత్వానికి, వేధింపులకు గురికాబడిందని ప్రాసిక్యూషన్ కథనం.

3. భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) సెక్షన్లు 304-బి మరియు 306 కింద నేరం రుజువు కావడంతో అప్పీలుదారులను దోషులుగా నిర్ధారిస్తూ ట్రయల్ కోర్టు భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) సెక్షన్304-బి కింద ఏడు సంవత్సరాలు మరియు భారతీయశిక్షాస్మృతి (ఐ.పి.సి) సెక్షన్ 306 కింద ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తేది.11-12-1997న తీర్పు వెలువరించింది.

4. దాని మీద, దోష నిర్ధారణ మరియు శిక్ష విధిస్తూ జారీ చేసిన ట్రయల్ కోర్టు ఉత్తర్వులను కొట్టి వేయాల్సిందిగా అభ్యర్థిస్తూ అప్పీలుదారులు హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు తేది.06-11-2008న ట్రయల్ కోర్టు వెలువరించిన ఉత్తర్వులను ఖరారు చేస్తూ అప్పీలుదారులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో దిగువకోర్టుల ఏకీభావ తీర్పులను స్పెషల్ లీవ్ పిటిషన్ ద్వారా సవాలు చేస్తూ అప్పీలుదార్లు ప్రస్తుత అప్పీళ్లను దాఖలు చేశారు.

5. అప్పీలుదారుల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ, ప్రస్తుత కేసులో అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందన్న విషయాన్ని కాదనలేము, ఇంతేకాకుండా, కట్నం డిమాండు చేయడానికి సంబంధించిన ఆధారాలను చూపడంలో ప్రాసిక్యూషన్ వి ఫలమైందని విన్నవించాడు.చివరగా,కట్నం,తేవాలంటూ ఒత్తిడి తెచ్చిన విషయాన్ని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ వి ఫలమైనప్పటికీ, ఒకవేళ అటువంటి సంఘటన జరిగిందని భావించినా, కట్నం డిమాండ్ చేసిన సంఘటన,మృతురాలి మరణం మధ్యన అనువైన సామీప్య, సజీవ సంబంధాలు లేవని కోర్టుకు నివేదించాడు.

6.మరొకవైపు,ప్రతివాది హర్యానా రాష్ట్రం తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ దిగువకోర్టుల ఏకీభావ తీర్పులలో జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితులు కల్పించడానికి ప్రాసిక్యూషన్ ఏ అంశాలను కూడా నిరూపించ లేక పోయిందని వివరించారు.మృతురాలు-బాధితురాలి అనుమానాస్పద మరణం దరిదాపు వివాహమైన సంవత్సరంలోపే సంభవించింది.ఇదేగాక, కట్నండిమాండుచేశారనినిర్దిష్టమైనపరిస్థితులను, దృష్టాంతాలను సాక్షులు ధృఢంగా వివరించారని నివేదించారు.

7. ఇరువురి వాదనలు,సాక్ష్యాధారాలు పరిశీలించిన, తర్వాత ఈ కోర్టుకు దిగువ ప్రశ్నలకు సమాధానం ఆవశ్యకం:

I. భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) సెక్షన్ 304-బి కింద నిందితులను శిక్షించడంలో ట్రయల్ కోర్టు ఇంకా హైకోర్టు తీసుకున్న నిర్ణయాలు సరియైనవేనా?

II. భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) సెక్షన్ 306–బి కింద నిందితులను శిక్షించడంలో ట్రయల్ కోర్టు, మరియు హైకోర్టు తీసుకున్న నిర్ణయాలు సరియైనవేనా?

**వాదాంశం – I** :-

8. ప్రారంభంలో,వరకట్న మరణాల పైన భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి.)ని విశ్లేషించడం అర్థమైనది భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి.) సెక్షన్ 304–బి క్రింద కట్నం డిమాండ్ చే యడానికి సంబంధించిన నిర్వచనం, శిక్షా నిర్దేశం ఈ క్రింది విధంగా ఉంది:

“ **304–బి. వర కట్నపు మరణం** – (1) ఒక మహిళ వివాహమైన ఏడు సంవత్సరాలలోపు కాలినగాయాలతోగాని, శారీరకగాయాలతోగాని లేక అనుమానాస్పద పరిస్థితుల్లో గాని మరణించినా మరియు మరణానికి ముందు ఆమెను కట్నం తెమ్మని వేధించినా లేక కట్నం డిమాండ్ చేస్తూ ఆమె భర్త, అతని యొక్క బంధువులు చేసిన వేధింపులు, క్రూరత్వం వల్లే ఆమె మరణించడం జరిగిందని నిరూపించబడినా అలాంటి మరణం ‘వరకట్నపు మరణం ’ అన బడుతుంది, మరియు ఆమె భర్త, అతని బంధువులు ఆమె మరణానికి కారకులుగా పరిగణింపబడతారు.

వివరణ:- ఈ సెక్షనుకు సంబంధించి ‘కట్నం’అన్నపదం, వరకట్న నిషేధ చట్టం , 1961 (1961 లోని 28వ చట్టం) యొక్క సబ్ – సెక్షన్2లోఇవ్వబడిన అర్థాన్నే కలిగి ఉంటుంది.

(2) వరకట్నపు మరణానికి కారకులు ఎవరైనా, ఏడు సంవత్సరాలకు తగ్గని జైలు శిక్ష మొదలుకొని యావజ్జీవకారాగారశిక్ష వరకు శిక్షింపబడతారు.”

సెక్షన్304బి(1)మహిళ ‘వరకట్నపు మరణము’ను నిర్వచిస్తుంది. వివాహమైన ఏడు సంవత్సరాలలోపు కాలినగాయాలతో గాని, శారీరకగాయాలతో గాని, లేక సహజ పరిస్థితుల్లో కాకుండా, అన్యథా మహిళ మరణం సంభవించినా, ఇంకా, ఆమె మరణానికి ముందు వరకట్న దురాశ కారణంగా భర్త, వారి కుటుంబ సభ్యుల క్రూరత్వానికి ఆమహిళలోనయినట్లుగా నిరూపించ బడినాదాన్ని‘వరకట్నపుమరణం’అంటారు.సబ్–క్లాజ్(2) లో వరకట్నపు మరణానికి కారకు

లెవరైనావారికి జైలు శిక్ష విధించే నిబంధన కల్పించబడింది.తదనుసారంగా, **మేజర్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్** (2015)5 యస్.సి.సి.201 కేసులో, ఈ కోర్టులోని త్రిసభ్య ధర్మాసనం ఈ క్రింది విధంగా స్పష్టం చేసింది :

> "10. ఐ.పి.సి. సెక్షన్304–బి ప్రకారం నేరనిరూపణకు సంబంధించి అవసరమైన పరిస్థితులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:
>
> (i) మహిళ మరణం'సహజ పరిస్థితుల్లో' కాకుండా కాలిన గాయాలతోగాని , శారీరకగాయాలతోగాని లేక వేరే విధంగా గాని సంభవించినదై ఉండాలి.
>
> (ii) సదరు మరణం ఆమె వివాహమైన ఏడు సంవత్సరాల లోపు సంభవించినదై ఉండాలి.
>
> (iii) భర్త లేక అతని బంధువు లెవరి వల్లనైనా ఆమె క్రూరత్వానికి లేక వేధింపులకు గురికా బడినదై ఉండాలి.
>
> (iv) సదరు క్రూరత్వం లేక వేధింపులు వరకట్న డిమాండుకు సంబంధించినదై ఉండాలి.
>
> (v) మహిళ మరణానికి ముందు భర్త,వారి కుటుంబ సభ్యులు ఆమెను క్రూరత్వానికి లేక వేధింపులకు గురి చేసినట్టుగా నిర్ధారించబడాలి.

9. భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి) సెక్షన్ 304–బి అర్ధ వివరణలో ఉన్న ప్రధమ వివాదాస్పద అంశం' వెనువెంటనే' (సూన్బిఫోర్) అనే పద బంధం సెక్షనులో ప్రయోగించబడి ఉండటం. ఇది ఒక నేర పూర్వక శాసనం. ఈ శాసనం యొక్క మూల ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని అర్ధ వివరణ విస్తృత కోణంలో అన్వయించాలి. అయినప్పటికిని , అర్ధ వివరణ నిరర్ధకత వైపు దారిచూపినా, లేక శాసన స్పూర్తికి విఘాతం కలిగిం చేలా ఉన్నా, కోర్టులు సముచితమైన కేసులలో ఖచ్చితమైన భావం పైన ఆధారపడి ఉండి, ఆప్రకారమైన సంక్లిష్టతలను మామూలుఅర్ధంలో అన్వయించవచ్చు. **[కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ (ఇంపోర్ట్), ముంబాయి వర్సెస్ దిలీప్ కుమార్ మరియు కంపెనీ,** (2018)9యు.సి.సి.1,

**స్టేట్ ఆఫ్ గుజరాత్ వర్సెస్ మన్సూఖ్ భాయే కంజి భాయే** 2020యస్.సి.సి. ఆన్లైన్యస్.సి. 412] కేసులుఈవిషయాన్నిసూచిస్తున్నాయి.ఈతరుణంలో, భారతీయశిక్షాస్మృతి (ఐ.పి.సి.) సెక్షన్ 304–బినిచేర్చడంలోశాసనాన్ని, ఉద్దేశాన్నిపరిశీలించాల్సినఅవసరంఎంతైనాఉంది.

10.ధీర్ఘకాలంగా పట్టిపీడిస్తున్న వరకట్న సామాజిక దురాచారం రూపుమాపడానికి పార్లమెంటు చేపట్టిన అనేక చర్యల్లో భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి.) సెక్షన్ 304–బి ఒకటి. వరకట్న దురాశ కారణంగా భర్త,ఆమె కుటుంబ సభ్యుల క్రూరత్వానికి మహిళలు లోనవుతున్నారు. ఇప్పుడూ ఈ సామాజిక దురాచారం కొనసాగుతొందన్న విషయాన్ని విస్మరించడానికి వీల్లేదు. ఈ సామాజిక దురాచారాన్ని రూపు మాపేందుకు పార్లమెంటు ప్రధమ సోపానంగా వరకట్న నిషేధ చట్టం 1961 ను తీసుకు రావడం జరిగింది. అయితే తగినన్ని చర్యలు లేవని భావించడంతో క్రిమినల్ (రెండవసవరణ) యాక్ట్ 1983(1983లోని46వచట్టం) ఆమోదించబడి భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి.) లోని సెక్షన్498–ఏ కలిగియున్న అధ్యాయం20–ఎ ప్రవేశ పెట్టబడింది.

11.అయినప్పటికీని,పైన పేర్కొనబడిన చర్యలను లక్ష్య పెట్టకుండా వరకట్న దురాచారం పెరిగి పోతూనే ఉంది.దీనికి తోడు, అనుమానాస్పద పరిస్థితుల్లో వరకట్న డిమాండ్ తో యువ వధువుల మరణాల ధోరణి తీవ్రమవుతూనే ఉంది. అందువల్ల వరకట్న మరణాలను రూపు మాపడానికి కఠినమైన చట్టం అవసరమన్న ఉద్దేశంతో లా కమిషన్ ఆ విషయాన్ని పరిశీలించాలని, తన 91వ లా కమీషన్ రి పోర్టులో తనకు తాను (సుమోటో) గా నిర్ణయించింది. ఆ సందర్భోచిత సమయంలో, ఐ.పి.సి.లోని నేర విధాన స్వరూప స్వభావాలు వరకట్న మరణాల సమస్య పరిష్కారానికి సరిపడవని లా కమిషన్ గుర్తించింది. వాళ్లు వివరించిన ప్రధానాంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

"1.3. ఒక వేళ, వరకట్న మరణం విషయమైన కేసులో చట్టం గుర్తించబడిన నేరానికి సంబంధించి న్యాయాత్మక అంశాలు సంతృప్తి పరచేలా సాక్ష్యం ఉన్నట్లయితే, మరియు ఆ వాస్తవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుజువు పరచగలిగితే, నిందితుని మీద అభియోగం మెపేందుకు శిక్షాస్మృతి (క్రిమినల్లా) ను'ఆశ్రయించ వచ్చు. అయితే , ఆచరణ విషయాని కొచ్చేటప్పటికి, ఎలాగైనా సరే, రెండు ప్రధానమైన అవరోధాలు ఎదురవుతాయి ...

**(i) ప్రత్యక్షంగా కనిపించే నిర్థిష్టమైన నేరాల చట్రం (పిజియన్హోల్)లో పూర్తి వాస్తవాలు ఇమడక పోవడం; లేక**

**(ii) పరిస్థితుల విశిష్టతలు ప్రత్యక్షంగా అటువంటి నేరారోపణకు సరిపడు రుజువులు కనుగొనడం కఠిన తరంగా మారుతుంది.**

**(వక్కాణింపు చేర్చబడినది)**

12.పైన చెప్పిన లా కమీషన్ రిపోర్టును మరియు పరంపరగా కొనసాగుతున్న వరకట్న సంబంధిత నేరాల సమస్యలను పరిగణనలోకి తీసుకొని పార్లమెంటు వరకట్న నిషేధ (సవరణ) చట్టం 1986 (1986లోని43వచట్టం) చేస్తూ వరకట్న నిషేధ చట్టానికి మరియు భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి.)కి సవరణలు ప్రతిపాదించింది. ఈ సవరణ ద్వారా భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి.) సెక్షన్ 304–బి నిర్ధిష్టమైన ప్రతిపాదనలతో ప్రవేశ పెట్టబడింది. భారత దేశంలో చోటు చేసుకున్న వరకట్నం అనే కంటక భూతం బెడదను రూపు మాపడానికే మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముందన్న ఉద్ధేశంతో రాజ్య సభలో సవరణ బిల్లును ప్రవేశ పెట్టిన శ్రీమతి మార్గరెట్ ఆల్వా ఈ విధంగా అభిప్రాయపడ్డారు:

> “ ఇది ఒక సామాజిక దురాచారము నేను చెప్పినట్టు సామాజిక శాసనం ప్రతి యొక్క దురాచారలను సవరించలేదు. ఎక్కడ ఏ విధంగా దానిని కఠిన తరంచేయాలి అనే ప్రయత్నంలో భాగంగానే మేము శిక్షను పెంచాము. ఇంతేకాదు,మేమింకా నిర్ధిష్ట ప్రమాణాల రూపకల్పన కూడా చేశాము. ఎందుకంటే, ఇప్పటి వరకు మాముఖ్య సమస్య ‘సాక్ష్యం’ సామాన్యంగా వధువుకి నిప్పు అంటుకోవడం లేక భార్యకి నిప్పు అంటుకోవడం వంటివి అత్తవారింట్లో నాలుగు గోడల మధ్య జరుగుతుంది. **వాస్తవానికి తన ఇంట్లోగాని లేక తన భర్త ఇంట్లోగాని లేక మహిళ వంటచేస్తుండగా నిప్పు అంటుకోవడమన్నది మీరు విని ఉండకపోవచ్చు. ఆమెకు నిప్పు అంటు కోవడమన్నది జరిగితే అది అత్తవారింట్లోనే, అది వంటింట్లో జరుగుతుంది. దాంతో వెంటనే సాక్ష్యం లభ్యమవడం పెద్దసమస్య. అందువల్లే మేము చట్టానికి జంట సవరణలు చేయదలిచాం. అవి కొన్ని అభిప్రాయాలతో జతకలిపి ఉంటాయి. అది వరకట్నపు మరణం కాదని లేక అది ఉద్ధేశపూర్వకంగా చేసింది కాదని నిరూపించుకోవాల్సిన బాధ్యత భర్తకు బదిలీ అవుతుంది.**

**(వక్కాణింపుచేర్చబడినది)**

13.సదరు సామాజిక దురాచారాలు ఇప్పుడు కొనసాగుతోందన్న విషయాన్ని విస్మరించడానికి వీల్లేదు. గ్లోబల్ స్టడీ ఆన్ హోమిసైడ్డ్ జెండర్– రేలేటెడ్ కిల్లింగ్ ఆఫ్ ఉమెన్ అండ్ గర్ల్స్" "శీర్షిక పరిశీలనలో యూ.ఎన్.ఓ. డ్రగ్స అండ్ క్లైమ్స్ గు రించి ప్రచురించిన నివేదిక ప్రకారం, 2018 సంవత్సరంలో మహిళలపై జరుగుతున్న హత్యాచారాలలో 40 నుంచి 50% దాకా వరకట్న మరణాలే భారత దేశంలో నమోదు అవుతున్నాయి. ఒకభయానకవాస్తవ o ఏమిటంటే 1999 నుంచి 2016 వరకు ఈ గణాంకాలు స్థిరంగా ఉండిపోయాయి. వాస్తవంలో, తాజా సమాచారం ప్రకారం, నేషనల్ క్రైమ్ రెకోర్డ్స్ బ్యూరో 2 019 లోనే (ఎన్.సి.ఆర్.బి) రికార్డుల ప్రకారం భారత శిక్షాస్మృతి (ఐ.పి.సి) సెక్షన్304–బి క్రింద 7115 కేసులు నమోదయ్యాయి.

14. అందువల్ల,వరకట్న నిషేధానికి పార్లమెంటు చేసిన చట్టాన్ని, ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని చట్టం యొక్క లక్ష్యం దెబ్బతినేలా కేసులను పరిమిత కోణంలో అన్వయించకుండా, విస్తృత కోణంలో అన్వయించాలి. శాసన మండలి ఉపయోగించిన పదబంధం 'వెనువంటనే' ("సూన్బిఫోర్") అంటే మహిళ చనిపోవడానికి'తక్షణం ముందు'అని వాళ్ల భావన కాదు. ఇదిసురక్షితం. దాన్ని హేతుబద్ధంగా నిర్ధారించే విషయాన్ని వాళ్లు కోర్టులకి విడిచిపెట్టారు. క్రూరత్వం లేక క్షోభ, వేధింపుల చర్యలు కేసు కేసుకి భిన్నంగా ఉంటాయి. అంతెందుకు, క్రూరత్వంతో కూడిన మాటల రంగులు కూడా శారీరక, మౌఖిక లేక ఉద్విగ్న భరతమైనవిగా పూర్తిగా భిన్నభిన్నరకాలు. ఈ పట్టిక వాస్తవంగా చెప్పాలంటే సమగ్రమైనది కాదు. అందువల్ల 'వెనువెంటనే' ("సూన్బిఫోర్") అన్న పదబంధం తేలికగా గ్రహించేలా వ్యక్త పరచడానికి ( స్టేట్ జాకెట్ ఫార్ములా ) ఈ కోర్టు ఖచ్చితమైన నిర్వచనం నిర్దేశించలేదు.కన్స్ రాజ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ (2000)5 యస్.సి.సి. 207 కేసులో ఈ కోర్టు ఈ విషయాన్ని స్పష్టపరిచింది.ఆ కేసులో త్రిసభ్య ధర్మాసనం తీర్పు చెబుతూ:

"15....'వెనువెంటనే,("సూన్బిఫోర్") అన్నది సంబంధార్ధకమైన పదం ప్రతి ఒక్క కేసులోను నిర్దిష్ట పరిస్థితుల కనుగుణంగా దానిని పరిశీలించాల్సి ఉంటుంది మరియు కాలపరిమితిని సూచిస్తూ తేలికగా గ్రహించేలా వ్యక్తపరచడానికి ( స్టేట్ జాకెట్ ఫార్ములా ) లేదు... **వరకట్న మరణాలకు సంబంధించి, మృతురాలి క్రూరత్వం లేక వేధింపుల ఉనికిని బయటపెట్టె పరిస్థితులు ప్రత్యేక సందర్భానికి మాత్రమే పరిమితం చేయబడలేదు. కానీ , సాధారణంగా అది ప్రవర్తనా సరళిని సూచిస్తుంది. అలాంటి ప్రవర్తన కొంత కాలవ్యవధి వరకు విస్తరించి వుంటుంది. 'సామీప్య మరియు సజీవ సంబంధం'కట్నం డిమాండ్మీద ఆధారపడే క్రూరత్వ పరిణామం, మరియు అందువల్ల, సంభవించే మరణం, ప్రాసిక్యూషన్ నిరూపించాల్సి ఉంటుంది. కట్నం డిమాండ్, సదరు**

**డిమాండ్ మీద ఆధారపడ్డ క్రూరత్వం లేక వేధింపులు ఇంకా మరణించిన తేది మధ్య కాలపరిమితి ఎక్కువగా లేని సంధార్భలలో ఉపేక్షించబడినదిగా పరిగణించాలి."**

**(వక్కాణింపుచేర్చబడినది)**

ఇదే తరహా అభిప్రాయం ఈ కోర్టు రాజేందర్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ (2015)6 యస్.సి.సి.477 తీర్పులో స్పష్టంచేసింది.

15.అందువల్ల క్రూరత్వం లేక వేధింపులు మరియు బాధితురాలి మరణం మధ్య సమయం 'వెనువెంటనే'(సూన్బిఫోర్) అన్న పదబంధంలోకి వస్తుందా రాదా అన్న విషయం కోర్టులు తమ విచక్షణాధికారం ఉపయోగించి నిర్ధారించాల్సి ఉంటుంది. అలా నిర్ధారించడానికి కీలకమైన అంశం క్రూరత్వం మరియు క్రూరత్వం వల్ల సంభవించిన వరకట్న మరణం మధ్యన**'సామీప్య మరియు సజీవ సంబంధం'** నిరూపించబడాలి.

16. మహిళ మరణించడానికి ముందు(సూన్బిఫోర్) భర్త, అతని బంధువులు చేసిన వేధింపులు క్రూరత్వం వల్లే వరకట్న మరణం సంభవించిందని ప్రాసిక్యూషన్ ని రూపించినపుడు, సాక్ష్యాధార చట్టం(ఎవిడెన్స్యాక్ట్) లోని సెక్షన్113-బి క్రింద దుర్ఘటనకి కారణం నిందితుడేనన్న అనుమానం కలుగుతుంది.ఆ తర్వాత సదరు నిందితుడు తన నిరపరాధిత్వాన్ని రుజువు చేసుకోవాల్సి ఉంటుంది. సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్యాక్ట్)లోని సెక్షన్113-బి ఈ క్రింది విధంగా ఉంది:

"**113బి.వరకట్న మరణాల భావన**– ఒక వ్యక్తి మహిళను కట్నపు మరణానికి గురి చేసినా, ఆమె చనిపోవటానికి ముందు తీవ్ర హింసకు, వేధింపులకు గురయినట్లు నిర్ధారణ అయిన పక్షంలో , సదరు వ్యక్తి ఆమెను వరకట్నపు మరణానికి గురిచేసినట్లు కోర్టు భావించాల్సి ఉంటుంది.

వివరణ: ఐపిసి లోని సెక్షన్304-బి లో (1860లోని45వ చట్టం) సూచించినట్టుగా 'వరకట్నపు చావు'ఈ సెక్షనుకు కూడా వర్తిసుంది."

17. సాక్ష్యాధార చట్టం(ఎవిడెన్స్యాక్ట్) లోని సెక్షన్113-బి ప్రకారం నమ్మబడిన విషయాన్ని లేవనెత్తవలసి వచ్చినప్పుడు భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి) సెక్షన్304 లోని అంశాలు నిర్ధారణ కావలసి

ఉంటుందని బన్సిలాల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హర్యానా , (2011)11యస్.సి.సి. 359 కేసులో ఈ కోర్టు ఉద్ఘాటించింది:

"19. ఇక్కడ పేర్కొనదగిన విషయం ఏమిటంటే, శాసన మండలి
ఎంతో తెలివిగా'షల్' అన్న పదం ఉపయోగించింది, ఆమెను క్రూరత్వం
మరియు క్షోభకు గురిచేసిన వ్యక్తే వరకట్న దురాశతో ఆమె మరణానికి
కారకుడయ్యాడని భావించేందుకు వీలుగా మరియు 'చట్ట పరంగా
వాస్తవం 'అని కోర్టుకు నివేదించేందుకు అనువుగా, అందువల్ల, పైన
చెప్పబడినట్లుగా తాను నేరస్తుడన్న అభిప్రాయాన్ని ఖండిస్తూ
నిరపరాధిత్వం రుజువు పర్చుకోవాల్సిన భారం నిందితునిపైన ఉంది
మరియు ఐ.పి.సి. సెక్షన్304-బి తో సంబంధంగల ఎవిడెన్స్యాక్ట్
లోని సెక్షన్113-బి కింద రుజువు చేసుకోవాల్సిన భారం ప్రత్యేకించి
కఠినమైన రీతిలో నిందితునిపైకి బదిలీ కాబడుతుంది.

20. అందువల్ల నేరంలో ఏయే అంశాలు ఇమిడి ఉన్నది, ప్రాసిక్యూషన్
తొలుత నిరూపించ గలిగితే, నిందితుడు వరకట్న మరణానికి కారకుడు
అన్న అనుమానం లేవదసే పని కోర్టుదవుతుంది."

(వక్కాణింపు చేర్చబడినది)

18. అందువల్ల,ఒకసారి గనక ముఖ్యమైన అంశాలు ప్రాసిక్యూషన్ ని రూపించ గలిగితే, సాక్ష్యాధార చట్టం(ఎవిడెన్స్యాక్ట్)లోని సెక్షన్113-బి యొక్క నేర నిరూపణకు సంబంధించిన విషయాలు ఎన్నో నిందితునికి వ్యతిరేకమవుతాయి. నిందితుడు వాటిని ఖండించవచ్చు.

19. సాక్ష్యాధార చట్టం(ఎవిడెన్స్యాక్ట్) లోని సెక్షన్113-బి కింద దుర్ఘటనను ఖండించే ప్రత్యేక గుణం న్యాయమూర్తులు, డిఫెన్స్ మరియు ప్రాసెకుషన్ పైన పెద్ద బాధ్యతను కల్పిస్తోంది. భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి)సెక్షన్304-బి కున్న ప్రత్యేక గుణాలను దృష్టిలో ఉంచుకొని న్యాయమూర్తులు, ప్రాసిక్యూషన్, డిఫెన్స్ లాయర్ల విచారణ సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరముంది. ఈ సందిగ్ధ పరిస్థితిని నిర్ధేశించడంలో కార్య విధాన పరమైన శాసనానికి కొన్ని రక్షణలున్నాయి. వాటిని ఇక్కడ పేర్కొనడం ఆవశ్యకం.

20. తరచూ ట్రయల్ కోర్టు నేర శిక్షాస్మృతి (సి.ఆర్.పి.సి)లోని సెక్షన్313 క్రింద నిందితులను ప్రశ్నించ కుండా చాలా ఉదాసీనముగా వారి స్టేట్మెంట్లను నమోదు చేయడము ఆందోళనకరం. ఈసెక్షన్313క్రింద నిందితుడి ఎగ్జామినేషన్ త ప్పనిసరి కార్య విధానపరమైన లంచనముగా భావించడానికి వీల్లేదు, ఎందుకంటే అది పక్షపాతము లేని ప్రాథమిక సూత్రము పైన ఆధాపడి ఉంది. పూర్తి నిజాయితీ తో ఈ అంశాన్ని చేపట్టాలి. ఈ ఏర్పాటు విలువైన సహజ న్యాయ సూత్రం కూర్పు– ఎదుటి పక్షం విన్నపము వినాలి–ఇరు పక్షాల విన్నపాలను వినాలి అన్న సూత్రం– (ఆడిఆల్ట్రామ్పార్టెమ్).ఆడి నిందితుడి నుంచి నేర నిరూపనకు సంబంధించిన విషయాలు ఎన్నో బయట పడటానికి వీలు కల్పిస్తుంది కాబట్టి. అందువల్ల న్యాయస్థానాలు నిందితులను చాలా జాగ్రత్తగా, అప్రమత్తతో ప్రశ్నించాలి. కోర్టు భాధ్యతగా వ్యవహరించేందుకు ఇది ఒక సూచన లాంటిది. న్యాయస్థానము నిందితుడి నేరాన్ని నిరూపించే పరిస్థితులు కల్పించి దానిపై అతని స్పందన తెలుసు కోవాలి.సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్యాక్ట్) లోని సెక్షన్113–బి, భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్304–బి, కున్న ప్రత్యేక గుణాలను దృష్టిలో ఉంచుకొని నిందితుని తరపున వాదనలను వినిపించే న్యాయవాది పైన కూడా విచారణ ప్రారంభం నుంచే అతని ప్రతివాదము జాగ్రత్తగా తయారు చేయాల్సిన అవసరము ఎంతైనాఉంది.

21. నేర శిక్షాస్మృతి (సి.ఆర్.పి.సి) లోని ఎంతో ప్రాధాన్యత వహించే సెక్షన్ 232 ప్రకారము, 'ప్రాసిక్యూషన్ సా క్ష్యం తీసుకొని, నిందితుని పరీక్షించి,ప్రాసిక్యూషన్ వా దనలను, నిందితుని ప్రతివాదమును విన్న తర్వాత, నిందితుడు నేరం చేసినట్లు తగిన సాక్ష్యం లేదని భావించినట్లైతే, న్యాయమూర్తి నిందితులను దోష విముక్తులనుచేస్తూ ఉత్తర్వులను జారీచేయాలి.' నేర శిక్షాస్మృతి (సి.ఆర్.పి.సి)లోని సెక్షన్ 232 నిబంధనల ప్రకారము నిందితుడు విడుదల కావడానికి అర్హుడుకాడని ట్రయల్ కోర్టు ముందుకు సాగి విచారణ తేదీలను నమోదుచేస్తూ ఆ నిందితునికి అమూల్యమైన హక్కును కల్పించిన నేర శిక్షాస్మృతి (సి.ఆర్.పి.సి) లోని సెక్షన్ 233 ప్రకారము అతనిని ప్రతివాదము ప్రారంభించాల్సిందిగాను, తన తరపున సాక్షులను ప్రవేశపెట్టాల్సిందిగాను ఆదేశించాలి. అలాంటి కార్య విధానపరమైన హక్కు సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్యాక్ట్) లోని సెక్షన్113–బి క్రింద నిరపరాధిత్వాన్ని రుజువు చేసుకొనే విధముగా ఏర్పాటైనది.

22.భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్304–బి కి సంబంధించిన రెండో వివాదాస్పద భాగము ఏమిటంటే,సదరు మహిళా మరణము ఆత్మహత్యగానో, ప్రమాదవశాత్తు జరిగిందనో చెప్పితప్పించుకొనేందుకు అవకాశము కల్పించ కూడదు.అలా వర్గీకరణము చేయక పోవడానికి మరణము సహజ పరిస్థితులలో కాకుండా, కొన్ని సందర్భాలలో హత్య లేక ఆత్మహత్య లేక యాదృచ్చికముగా సంభవించినదా అన్న సందిగ్ధత కారణముగా, ఏది ఎలా ఉన్న, హత్యలా,ఆత్మహత్యలా, ప్రమాదాల లేక దుర్ఘటనలా అన్న సంభోధనా క్రమములో వశతావలు బయట

పడకుండా ఉండే పరిస్థితులను పేర్కొనే ప్రయత్నము కూడా భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) లోని సెక్షన్304–బి కలిగి ఉంది.

23. అందువల్ల,భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్ 304–బి క్రింద మిగతా సమస్త అంశాలు పరిపూర్తి అయిన పక్షములో, ఎలాంటి మరణము అయినా, కాలిన గాయాలతో గానీ, లేక శారీరక గాయాలతోగానీ లేక సాధారణ పరిస్థితులలోగాక ఇతర విధముగా సంభవించినట్లేయితే, శాసన నిర్దేశిత భాషలో, 'వరకట్నపు మరణము'అని చెప్పబడుతుంది మరియు మహిళా యొక్క భర్త గానీ లేక అతని బంధువులుగానీ ఆమె మరణానికి కారకులుగా పరిగణింపబడతారు, అన్యధా నిరూపితమైతే తప్ప. వరకట్న మరణానికి కారకులు ఒకరా లేక అనేకుల అన్న విషయము భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) లోని సెక్షన్ లో స్పష్టముగా నిర్దేశించ బడినది.**( మాయా దేవి వర్సెస్**

24. భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) లోని సెక్షన్ 304–బి పరిశీలించిన మేము ఇక కేసులో నియోగ్యతల పైన దృష్టి సారిస్తాము.అప్పీలుదారుల వాదనలను తిరస్కరించాల్సిందేనన్న విషయము సుస్పష్టము.తేదీ. 01–07–1994న మృతురాలు మరియు నిందితుని వివాహమైన దని మరియు31–07–1995న భార్య (యువతి) మరణించినదని అంగీకరించిన విషయం వాస్తవమే.

25.మరణానికి గల కారణాలకు సంబంధించి వైద్యుడు (పి.డబ్లు.3) 85% కాలిన గాయాలతో ఉన్న మృతురాలి శరీరము కిరసనాయిలు వాసనరావడము గమనించాడు.అందువల్ల, ప్రస్తుత కేసులో మృతురాలు–బలిఅయిన భాధితురాలు కాలిన గాయాల వల్ల మరణించడం సంభవించినది. మరణం మహిళా వివాహమైన ఏడు సంవత్సరముల లోపు కాలినగాయాలకు సంబంధించినదై ఉండడములో స్పష్టముగా నేరానికి సంబంధమున్న తొలి రెండు నిబంధనలు నెర వేరినట్లైంది.
26. ఇక కట్నం విషయానికి వస్తే గనుక రికార్డు లోని సాక్ష్యం ఈ విధముగా ఉంది. మృతురాలి సోదరుడు (పి.డబ్ల్యు.7) ఆమె వివాహమైన నెల రోజుల తర్వాత'రక్షాబంధన్'సందర్భముగా ఆమె వైవాహిక గృహానికి వచ్చినప్పుడు తను చలినంత కట్నము తేలేదన్న కరణముగా తనను నిందితుడు, భర్త ఇంకా అత్తగారు శరీరకముగా వేధిస్తున్నారని మృతురాలు అతనికి వియవరించినది.ఇంతేకాదు, స్కూటర్కావాలంటూనిందితులుప్రత్యేకముగాడిమాండ్చేస్తొన్నారన్నవిషయంకూడాచెప్పింది. ఆమె ఈ విషయాలను బయట పెట్టడములో ఆమె తండ్రి ఇంటికి తీసుకు రాబడింది. తండ్రి (పి.డబ్ల్యు. 6) కి ఆమె అన్నీ సంగతులూ చెప్పింది. ఆ తర్వాత మృతురాలు మరణానికి కేవలము ఒక నెల ముందు తన వైవాహిక గృహానికి తిరిగి రావడం జరిగింది. కానీ , అప్పుడు కూడా అదనపు కట్నం తెచ్చివ్వమని నిందితుడు వేధించసాగాడు. పైన తెలిపిన విషయాన్ని కూడా మృతురాలు తన తండ్రి ఇంటికి వచ్చిన సందర్భములో తండ్రికి వియవరించడం జరిగింది.

27.ఇక్కడ చెప్పాల్సిన మరో విషయం ఏమిటంటే, మరణానికి ఒక వారం ముందు తీజ్ పండగ సందర్భముగా, మృతురాలి మరో సోదరుడు (పి.డబ్ల్యు.10) ఆమెను వైవాహిక గృహములో కలిశాడు. అప్పుడు మృతురాలు తన దుస్థితినంతటిని తన సోదరునికి వివరించినది.ఆ తర్వాత తేదీ.31-07-1995న కొందరు గ్రామస్తులు తన కూతురు ఆసుపత్రిలో చేరినట్లుగా మృతురాలి తండ్రికి సమాచారమిచ్చినారు.ఆసుపత్రికి చేరుకోగానే మృతురాలు కాలిన గాయాలతో మరణించినట్టు ఆయన గుర్తించారు. పైన వివరించిన గొలుసుకట్టు పరిస్థితులను పరిశీలించినట్లైతే అదనపు కట్నం డిమాండ్ మరియు మృతురాలి మరణము మధ్యన అనువైన సామీప్య, సజీవ సంబంధం ఉన్నట్టుగా అర్ధమవుతుంది.పైన పేర్కొనబడిన సాక్షుల వాంగ్మూలాలను నిశితముగా పరిశీలించిన తర్వాత ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు ఆ సాక్ష్యాలను బలపరచేవిగాను మరియు స్థిరమైనదిగాను నిర్ధారించారు.దిగువ కోర్టులు సాక్షులను విశ్వసనీయముగాను దాని ఆధారముగా చలినంత అదనపు కట్నం తెనందుకు మృతురాలు మరణానికి ముందు వేధింపులకు గురైందనే అభిప్రాయానికి వచ్చాయి. ట్రయల్ కోర్టు, హై కోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాలతో మేము సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాము.

28.మృతురాలి వివాహమైన సుమారుగా సంవత్సరం తర్వాత ఆమె కాలిన గాయాలతో మరణించిందని నిరూపించడములో ప్రాసిక్యూషన్ వి జయం సాధించినట్టుగా పై విశ్లేషణ వల్ల విస్పష్టమే.ఇదేకాదు, ఆమె మరణానికి ముందు అదనపు కట్నం తెనందుకు క్రూరముగా హింసించబడినట్లుగాను, క్షోభకుగురైనట్లుగానూ, నిరూపితమైనది. భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్304-బి ప్రకారము అన్నీ అంశాలు సంతృప్తి కలిగించడంతో సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్యాక్ట్)లోని సెక్షన్ 113-బి కింద నిబిడీకృతమై ఉన్న భావన భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్304-బి నిర్దేశించిన విధముగా నేరస్థులైన అప్పీలుదారులకు వ్యతిరేకముగా వర్తిస్తుందన్న విషయం సుస్పష్టమే.

29. పైన చెప్పబడిన భావనను ఖండించాల్సిన భాధ్యత, అందువలన నిందితునిపైకి బదిలీఅయినది. అప్పీలుదారుల తరపున న్యాయవాది వాదనలను వినిపిస్తూ అది యాదృచ్ఛిక మరణమని అందువల్ల అప్పీలుదారులపైనా ఎలాంటి భాధ్యత మోపడానికి అవకాశములేదని మాముందు విన్నవించారు.ఏది ఎలగున్న, ప్రస్తుత కేసులో మరణం యాదృచ్ఛికమనిగాని, లేక ఈ మరణంతో తమకు ఎలాంటి సంబంధముగాని లేదని నిందితవ్యక్తులు సాక్ష్యం ప్రవేశపెట్టలేక పోయారు.

30.కాబట్టి వైద్యుడి సాక్ష్యం ప్రకారం, మృతురాలి శరీరం మొత్తము కిరసనాయిలులో ముంచబడిందన్న విషయం గమనార్హము. అందువల్ల ప్రమాద ఘటన గానమ్మించేయత్నాన్ని సురక్షితంగా నియమవిరుద్దమైనదిగా తోసివేయవచ్చు. ట్రయల్ కోర్టు ముగించిన విధము:

" ఈ పరిస్థితులన్నీ సూచిస్తున్నట్టుగా , మృతురాలు తన శరీరము మీద కిరసనాయిలు చల్లుకొని ఆత్మహత్యచేసుకునైనా ఉండాలి లేక ఆమె శరీరముపైన నిందితుడుగాని మరెవరైనా గాని కిరసనాయిలు చల్లి నిప్పు అంటించైనా ఉండాలి మరియు అది యాదృచ్చికము గానే జరిగిందన్న నిందితుని తరపున విద్యావంతుడైన న్యాయవాది చేసిన వాదన ఎంత మాత్రము రుజువు కాలేదు."

31. కాబట్టి,సాక్ష్యాధార చట్టము లోని సెక్షన్113-బి క్రింద ఊహ యొక్క స్వరూపము ప్రత్యేక కేసులలో సంపూర్ణ ప్రభావము కలిగిఉంది. దానిని ప్రస్తుత నిందితుడు-అప్పీలుదారుడు ఖడించలేక పోయారు. భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) లోని సెక్షన్304-బి నిందితుడు-అప్పీలుదారులను దోషులుగా నిర్ధారిస్తూ దిగువ కోర్టుల ఏకీభావన తీర్పులలో మేము జోక్యం చేసుకునేలా అప్పీలుదారులు తమ కేసును నిరూపించు కోవడంలో విఫలమయ్యారు.

వాదాంశము-II

32. భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి)లోని సెక్షన్304-బి క్రింద వాళ్ళ దోష నిర్ధారణకాక, అప్పీలుదారు భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్306 క్రింద వాళ్ళ దోష నిర్ధారణను సవాలు చేశారు.ఆత్మహత్యకు పురికొల్పడానికి సంబంధించి భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్306 ఈ క్రింది విధముగా ఉంది:

"**306.ఆత్మహత్యకు పురికొల్పుట**;-ఒక వ్యక్తిని ఆత్మహత్య చేసుకొనేందుకు కారణ భూతులైన వారెవరైననూ, అట్లు ఆత్మహత్యకు పురికొల్పిన వారెవరైననూ పది సంవత్సరముల వరకు కఠిన లేక సాధారణ జైలు శిక్షలోశిక్షింపబడుదురు మరియు జరిమానా కూడా విధింపబడును."

33. కేవలము అధ్యయనము 'చేసినంత మాత్రము చేతనే నిబంధనలు సూచిస్తున్నదేమిటంటే, ప్రధమముగా, భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్306 క్రింద మహిళ ఆత్మహత్య చేసుకున్నట్టుగా నిరూపించగలగాలి, ఆ తర్వాత ఆ విధంగా ఆత్మహత్య చేసుకునేందుకు పురికొల్పన వ్యక్తి ఆ విషయంలో కీలకమైన పాత్ర పోషించినట్లుగా ప్రాసిక్యూషన్ నిరూపించాల్సిన అవసరముంది.అయితే తరువాతి విషయానికి సంబంధించి, కొన్ని పరిస్థితులలో భర్త లేదా అతని బంధువుకు వ్యతిరేకముగా వివాహితను ఆత్మహత్య దిశగా, పురిగొల్పినట్టుగా సాక్ష్యాధార చట్టము(ఎవిడెన్సాక్ట్ ) లోని సెక్షన్113- ఎ భావన కలిగిస్తుంది. మిగతా పరిస్థితుల జోలికి

పోకుండా నిబంధనను పరిశీలించినప్పుడు, ఆత్మహత్య చర్యను ప్రాసిక్యూషన్ ముందుగా నిరూపించాలన్న విషయములో మాత్రమే సదరు భావన ఆకర్షిస్తుందని అదిసూచిస్తుంది. భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి)లోని సెక్షన్306 క్రింద నేరాన్ని సంఘటిత పరచి విషయానికి సంబంధించి అవసరమైన అంశాలు వజీర్ చంద్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హర్యానా (1989)1సుప్రీం కోర్టు కేసులు (ఎస్.సి.సి)244 తీర్పులో ఈ కోర్టు పరిశీలించి ఈ క్రింది విధముగా వివరించింది:

"5.... సెక్షన్లు 306, 307 (స్పష్టతఅవసరం107)(సిక్) కలిపి చదివితే గనుక స్పష్టముగా విశదమవుతుంది , ఎ వ్యక్తి అయినా మరో వ్యక్తిని ఆత్మహత్య దిశగా, పురిగొల్పినట్టయితే మరియు ఆ విధముగా పురిగోల్పబడినందువల్ల ఆమరో వ్యక్తి గనుక ఆత్మహత్య చేసుకున్నట్లైతే అందుకు పురిగొల్పిన వ్యక్తి పీనల్కోడ్ లోని సెక్షన్ 306 క్రింద శిక్షింపబడతాడు. ఆత్మహత్యకు ప్రేరేపించినందువలన. **ఈ నిబంధనని గనుక ఖచ్చితముగా అధ్యయనము చేసినట్లైతే ఒక వ్యక్తి ఏ ఇతర వ్యక్తిని ఆత్మహత్య చేసుకొనేందుకుపురిగొల్పినందుకు దోషిగా గుర్తింపబడే ముందు , సదరు ఇతర వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్టుగా నిరూపించబడాలన్న విషయం స్పష్టమవుతుంది."**

**(వక్కాణింపుచేర్చబడినది)**

34. ప్రస్తుత కేసులో,మృతురాలు ఆత్మహత్య చేసుకొన్నట్లుగా ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు నిర్ధారించాయి.ఏమైనప్పటికినీ,దిగువ కోర్టులు ఆఅభిప్రాయానికిరావడం కేవలం ఊహాజనిత అంశమేననిమా నిశ్చితాభిప్రాయము, అందుకు కారణము దానిని సమర్ధించేందుకు ఎలాంటి సాక్ష్యాధారాలు లేక పోవడమే. ఈ విషయములో దిగువ కోర్టు వాద సరళి ఈ విధముగా ఉంది:

" మళ్ళీ ప్రత్యక్ష సాక్ష్యమన్నది లేదు, ప్రాసిక్యూషన్ తరపున (స్పష్టత అవసరం) (సిక్) నిందితులలో ఎవరైనా మృతురాలి శరీరము పై కిరసనాయిలు చిలకరించి ఆమె మృతికి కారకులయ్యారని ఒకే వాస్తవము మీనా కుమారి ఒంటి పైన కిరసనాయిలు చల్లుకొని తనకు తాను అంతం చేసుకుంది. "

35.తగిన సాక్ష్యం లేక పోయిందన్న వాస్తవం దృష్ట్యా, ఆత్మహత్య చర్యను నిరూపించే సాక్ష్యం సహేతుకమైన సందేహానికి అతీతముగా, సాక్ష్యాధారచట్టం(ఎవిడెన్సాయ్క్ట్) లోనిసెక్షన్ 113-బి క్రింద కలిగే అభిప్రాయం ప్రాసిక్యూషన్కు అంతగా ఉపకరించాదు... సరైన సాక్ష్యాన్ని ప్రవేశ పెట్టి మృతురాలు ఆత్మహత్య చేసుకుందని అనడంలోని ముఖ్యమైన అంశము ప్రాసిక్యూషన్

నిరూపించలేకపోయినది. ప్రస్తుత కేసులో, మహిళ మరణం సంభవించినది. ఆత్మహత్య వలన అని నిరూపించడములో ప్రాసిక్యూషన్ వి ఫలమవడంతో భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్306 ప్రకారము అప్పీలుదారులకు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించిన దృష్ట్యా దిగువ కోర్టు నిర్ణయంలోజోక్యం చేసుకొనే అర్హత కలిగిఉన్నట్టుగా ఈ కోర్టు భావిస్తుంది.

**తీర్మానాలు:**

36. పునరావృతం అయినప్పటికి, భారతీయ శిక్ష్యాస్మృతి(ఐ.పి.సి) లోని సెక్షన్304–బి తో చదువబడు సెక్షన్113–బి సంక్లిప్తముగా ఈ విధముగా ఉంది:

i. శాసనం యొక్క మూల ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని భారతీయ శిక్షాస్మృతి (ఐ.పి.సి) లోని సెక్షన్304–బి ని వధువు దహనం మరియు వరకట్న దురాశ అన బడేచీడను రూపుమాపడానికి అర్థం చెప్పుకోవాలి.

ii.భారతీయ శిక్షాస్మృతి(ఐ.పి.సి)లోని సెక్షన్ 304–బి ప్రకారము నేరములో ఏయే అంశాలు ఇమిడి ఉన్నది ప్రాసిక్యూషన్ తొలుత నిరూపించాలి. ఒకసారి ఈ అంశాలు సంతృప్తికరంగా ఉన్నట్లేయితే, సాక్ష్యాధారాల చట్టం (ఎవిడెన్స్యాక్ట్) లోని సెక్షన్113–బి లో పొందుపరచిన విధంగా దుర్ఘటన నిందితునికి ప్రతికూల మవుతుంది.

iii. మహిళా మరణానికి ముందు‘ వెనువెంటనే’ (సూన్బిఫోర్) భర్త, వారి కుటుంబ సభ్యులు వేధించి ఉండాలని భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి) సెక్షన్ 304–బి చెబుతున్నప్పటికీ, ఇక్కడ సూన్బిఫోర్ అంటే మహిళ చనిపోవడానికి‘తక్షణం ముందు’ అని మాత్రమే అన్వయించడానికి వీల్లేదు. భర్త , అతని బంధువులు చేసిన వేధింపులు, క్రూరత్వం వల్లే వరకట్న మరణం జరిగిందని నిరూపించేందుకు అనువైన సామీప్య, సజీవ సంబంధాలను ప్రాసిక్యూషన్ నిరూపించాలి.

iv.భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి) లోని సెక్షన్ 304–బి మరణం హత్యయా, ఆత్మహత్య లేక యాదృచ్ఛికమా అన్న వర్గీకరణం చేయడానికి ప్రత్యక్షంగా కనిపించే నిర్ధిష్టమైన నేరాల చట్రం (పిజియన్హోల్ )ఆధారంగా చేసుకోదు, సెక్షనులో సూచించినట్టుగా‘ సహజ పరిస్థితులలో కాని మరణం పరిధిలో’ అన్నది హత్యయా, ఆత్మహత్య లేక యాదృచ్ఛికమా అంటూ కేసుల్లోని సందిగ్ధత కారణంగా.

v.సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్యాక్ట్) లోని సెక్షన్113–బి, భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 304–బి కున్న ప్రత్యేక గుణాలను దృష్టిలో ఉంచుకొని న్యాయమూర్తులు,ప్రాసిక్యూషన్, డిఫెన్స్ లాయర్ విచారణ సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలి.

vi. నేర శిక్షాస్మృతి(సి.ఆర్.పి.సి) సెక్షన్ 313 కింద 313 ట్రయల్ కోర్టులు నిందితులను ప్రశ్నించకుండా చాలా ఉదశీనంగా వారి స్టేట్మెంట్లు నమోదు చేయడం ఆందోళనకరం. ఈ సెక్షన్ కింద నిందితుడి ఎగ్జామినేషన్ ను తప్పనిసరి లాంఛనప్రాయమైన వాడుకగా భావించడానికి వీల్లేదు, ఈ అంశం న్యాయమైన నిర్వహణ అనే ప్రాథమిక సూత్రం మీద ఆధారపడి ఉన్నందున పైన తెలుపబడిన ఈ నిబంధనలో విలువైన సహజ న్యాయసూత్రం'అడీఆల్టరమ్పార్టెమ్' (ఎదుటి పక్షం విన్నపం వినాలి–ఇరు పక్షలా విన్నపాలను వినాలి అన్న సూత్రం ఇమిడి ఉంది, అందువల్ల నిందితుడి నుంచి నేర నిరూపణకు సంబంధించిన విషయాలు ఎన్నో బయటపడటానికి వీలుంటుంది. అందువల్ల న్యాయస్థానాలు నిందితులను చాలా జాగ్రత్తగా, అప్రమత్తతతో ప్రశ్నించాలి.

vii.న్యాయస్థానాలు నిందితుడి నేరాన్ని నిరూపించే పరిస్థితులు కల్పించిదాని పై అతని స్పందన తెలుసుకోవాలి. విచారణ ప్రారంభమైనప్పటి నుండి ప్రతివాది తరపు వాదనలను తగిన జాగ్రత్తతో సంసిద్ధంచేయాల్సిన భాధ్యత నిందితుడి న్యాయావాది పై కూడా ఉంది. ఇదే సమయంలో ట్రయల్ కోర్టులు భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 113–బి కున్న ప్రత్యేక విశిష్టతల్ని దృష్టిలో ఉంచుకొని అన్ని ముఖ్యాంశాల మీద సమతౌల్యం పాటించాలి.

viii. నేర శిక్షాస్మృతి (సి.ఆర్.పిసి) సెక్షన్ 232 ప్రకారం 'ప్రాసిక్యూషన్ సా క్ష్యం తీసుకొని, నిందితుడిని పరీక్షించి, ప్రాసిక్యూషన్ వా దనలను, నిందితుని ప్రతి వాదమును విన్నతర్వాత, నిందితుడు నేరం చేసినట్లు తగిన సాక్ష్యాధారాలు లేవని భావించినట్లయితే, న్యాయమూర్తి నిందితులను దోష విముక్తులను చేస్తూ ఉత్తర్వులను జారీ చేయాలి. అటువంటి విచక్షణాధికారం ట్రయల్ కోర్టులు ఉత్తమయత్నంతో భాగంగా ఉపయోగించుకోవాలి.

ix.నేర శిక్షాస్మృతి(సి.ఆర్.పి.సి) సెక్షన్232 ప్రకారం నిందితుడు విడుదలకు అర్హుడుకాడని ఒకసారి ట్రయల్ కోర్టు నిర్ధారించిన పక్షంలో సదరు ట్రయల్ కోర్టు ముందుకుసాగి విచారణ తేదీలను నమోదు చేస్తూ ఆ నిందితునికి అమూల్యమైన హక్కును ప్రసాదించిన నేర శిక్షాస్మృతి (సి.ఆర్.పి.సి) లోనిసెక్షన్233 ప్రకారం అతనిని ప్రతివాదం ప్రారంభించాల్సిందిగాను, తన తరపున సాక్షులను ప్రవేశ పెట్టాలసిందిగాను ఆదేశించాలి.

x. ఇదే సమయంలో, ట్రయల్ కోర్టులు అన్ని ముఖ్యాంశాల మధ్య సమతౌల్యం పాటించాలి. విచారణను వేగంగా ముగించాలి. వరకట్నం చావుల కేసుల్లో ఉన్న సంక్లిష్టతలను అడ్డు పెట్టుకొని కేసు విచారణకు జాప్యం చేయడానికి వేస్తే ఎత్తుగడలను అనుమతించకూడదు.

xi.పైన పేర్కొన్న బడినవేకాక, అధ్యక్ష న్యాయాధిపతి (ప్రిసైడింగ్జడ్జి) తీర్పు చెప్పేటప్పుడు మరియు సముచిత శిక్ష విధించేటప్పుడు ఈ కోర్టు నిర్ధేశించిన మార్గదర్శకాలను అనుసరించాలి.

xii.నిస్సందేహంగా,పైన వివరించిన విధంగా, దేశంలోరోజురోజుకి వరకట్న దురాచారం పెరిగిపోతోందనడంలో సందేహం లేదు. అయినప్పటికి కొన్నిసార్లు నేరంలో భర్త వైపు కుటుంబ సభ్యులకు క్రియాశీలక పాత్రలేక పోయినా, వారు దూరంగా నివసిస్తున్నా ఇందులోకి లాగుతుంటారన్న విషయం గమనించదగినది. ఇలాంటి సందర్భాల్లో కోర్టు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

37.పైన తెలిపిన నిర్ణయాల దృష్ట్యా, సాక్ష్యాధారాలు పరిశీలించిన మీదట హై కోర్టు మరియు ట్రయల్ కోర్టు అప్పీలుదారులను భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 304–బి కింద నేరస్తులుగా నిర్ధారించడంలో ఎలాంటి తప్పిదం చేయలేదని మరియు అప్పీలుదార్లు సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్యాక్ట్) లోని సెక్షన్113–బి ప్రకారం రుజువు చేసే భారం నేరవేర్చడంలో విఫలమయినట్టుగా భావిస్తున్నాము.అయినా,అన్ని అంశాలను, సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకొని భారతీయ శిక్షాస్మృతి(ఐపిలసి) సెక్షన్306 కింద నేరం రుజువు కాలేదని భావిస్తున్నాము. కాబట్టి భారతీయ శిక్షాస్మృతి (ఐపిలసి) సెక్షన్306 కింద నేర నిర్ణయం మరియు విధించిన శిక్ష రద్దు పరచడమైనది.

38. పైన తెలిపిన మేరకు అప్పీళ్లను అనుమతించడమైనది. వివిధ అర్జీలు ఏమైనా పెండింగ్ లో ఉంటే వాటిని పరిష్కరించబడినవిగా తీర్పు చేయడమైనది.

..................................

ప్రధానన్యాయమూర్తి

(ఎన్.వి.రమణ)

..................................

న్యాయమూర్తి

(అనిరుద్ధబోస్)

న్యూఢిల్లీ,

28మే, 2021.